నిజామాబాద్ | కామారెడ్డి
వార్త

గ్రామాల అభివృద్ధి బిఆర్ఎస్ లక్ష్యం

భిక్కనూర్, ప్రభాతవార్త:
మండలంలోని బస్వాపూర్ గ్రామంలో బుధవారం సిసి రోడ్డు పనులను సర్పంచ్ మల్లేష్ మంజుల మల్లారెడ్డి, ఎంపీపీ గాల్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సింహారెడ్డి, ఎంపీటీసీ లీలా వతి బాలాగౌడ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సం దర్భంగా ఎంపీపీ మాట్లా డుతూ ఎంపీటీసీ నిధులు 2లక్షల 50వేల రూపాయలతో సీసీ రోడ్డు పనులను ప్రారం భించడం జరిగిందని, గ్రామ భివృద్ధికి సహకరిస్తున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గంప గోవర్ధన్‌కు గ్రామస్తులు తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బిక్షపతి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ హనుమంత్ రెడ్డి, ఉన్నారు.

మాల్యాద్రి రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన సభాపతి

బాన్సువాడ జనవరి 4 ప్రభాతవార్త
మాల్యాద్రి రెడ్డి కుటుంబాన్ని బుధవారం తెలంగాణ సభవతి పోచారం శ్రీనివాస్ రెడ్డి పరా మర్శించారు. కోటగిరి మండలం కొత్త పల్లి క్యాంపులో %దీఙ్రూ% నాయకులు వి. మల్యాద్రి రెడ్డి ని పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి. ఇటీవల మల్యాద్రి రెడ్డి తండ్రి అంకిరెడ్డి అనా రోగ్యంతో మరణించారు. అంకిరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించిన స్పీకర్ పోచారం మల్యాద్రి రెడ్డిని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. నాయకులు పోచారం సురేందర్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, స్పీకర్ పోచారం తో ఉన్నారు.

టివియువి క్యాలెండర్ ఆవిష్కరణ

ఆర్మూర్ రూరల్, ప్రభాతవార్త:
తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక ఆధ్వర్యంలో టివియువి 2023 నూతన క్యాలెండరును ఎ.సి.పి వెంకటెశ్వర్లు చేతుల మీదుగా ఆవిష్కరించారు. అసిస్టెంట్ కమి షనర్ ఆఫ్ పోలీస్ వెంకటెశ్వర్లు మాట్లా డుతూ తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక విద్యార్థుల సమస్యలపై పోరాటం చేస్తున్న విద్యార్థి సంఘం టివియువి అన్నారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించడం టివియువి ప్రముఖ పాత్ర వహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టివియువి రాష్ట్ర కో ఆర్డినేటర్ లాల్ సింగ్, నిజా మాబాద్ జిల్లా ఇంఛార్జి నవీన్, సుభాష్, ఆనంద్, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక రవాణాను ఆపేయాలి

కల్దుర్కి గ్రామస్థులు

బోధన్, జనవరి4 ప్రభాతవార్త :
బోధన్ మండలంలోని సిద్దాపూర్ గ్రామం నుండి కల్దుర్కి మీదుగా నడుపుతున్న ఇసుక రవాణాను ఆపివేయాలని కల్దుర్కి గ్రామస్థులు ఆర్ఐకి వినతిపత్రం అందజేశారు. జిల్లా కలెక్టర్, బోధన్ తహ సీల్దార్‌లు స్పందించి సిద్దాపూర్ ఇసుక పాయింటును ఆఎ వేయాలన్నారు. పరిమితికి మించి ఇసుక తీసుకెళ్తున్నటువంటి టిప్పర్లు, పెద్దపెద్ద టారస్లతో రోడ్లన్ని ధ్వంసం అవుతున్నాయని, రోడ్ల దుస్థితి ఒకసారి చూడండని ఆగ్రహం వ్యక్తం చేశారు. వే బిల్లు ఇస్తున్న ప్రభుత్వ రెవిన్యూ అధికారి ఎదుటే పెద్ద టారస్ లో ఓవర్ లోడ్ తో ఇసుకను తీసుకెళ్తుంటే మా గోస ఎవరితో చెప్పుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం అధిక లోడుతో వెళ్తున్న ఇసుక లారీలను కల్దుర్కి గ్రామస్థులు అందోళన చేసి అడ్డుకున్నారు. అధికారులు వస్తే గానీ, వాహనాలను వదిలే ప్రసక్తి లేదని భీష్మించి కూర్చోవడంతో రెవెన్యూ సిబ్బంది, రూరల్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని గ్రామస్తులను సముదాయించారు.

విద్యార్థులకు సైబర్‌నేరాలపై అవగాహన

ఎడపల్లి, ప్రభాతవార్త
ఎడపల్లి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎడపల్లి తెలుగు మీడియం పాఠశాలలో ఈ గురువారం రోజున పోలీస్ శాఖ వారు విద్యార్థులకు సైబర్ క్రైమ్స్ పై అవగాహన సమావేశం నిర్వహించారు. ఏఎస్ఐ ఎడపల్లి గారు మరియు వారి సిబ్బంది మాట్లాడుతూ ఈ రోజుల్లో విద్యార్థులు మొబైల్ ఫోన్స్ లో గేమ్స్ ఎక్కువగా ఆడుతున్నారని, దీనివల్ల వారి సమయం వృధా కావడమే కాకుండా దురలవాట్లకు లోను అవుతారని మరియు ఈ రోజుల్లో ఇంటర్నెట్ కు సంబంధించిన సైబర్ క్రైమ్ అధికంగా జరుగుచున్నవని దీనిపట్ల అప్రమత్తంగా ఉండాలని, అపరిచితులకు తమ బ్యాంకు డీటెయిల్స్ ను ఎకౌంట్ నెంబర్, ఓటిపి, ఆధార్ నంబర్ లాంటివి ఇవ్వకూడదని తెలియజేశారు. దీనివల్ల మనము ఆర్థిక నష్టం జరగకుండా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్ఐ ఇలియాస్ కాంస్టేబుల్స్ భాస్కర్, విష్ణువర్ధన్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నర్సరీలో ముమ్మరంగా మొక్కల పెంపకం

నస్రుల్లాబాద్ జనవరి 4 (ప్రభాతవార్త)
నస్రుల్లాబాద్ మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన హరితహారం లో భాగంగా ప్రతి పల్లెలో నర్సరీని ఏర్పాటు చేసి మొక్కల పెంపకం చేపట్టారు. నస్రుల్లాబాద్ 17 గ్రామ పంచాయతీలో ప్రభుత్వం పరిధి లోని లక్ష్యం మేరకు మొక్కలను పెంచు తున్నారు .జూన్ మాసం నాటికి మొక్కలను సిద్ధంగా ఉంచాలని అధికారులు భావి స్తున్నారు .ప్రతి పల్లె నర్సరీలో హరితహారం కార్యక్రమంలో నాటినందుకు సిద్ధం చేస్తు న్నారు. పని సేవకుడు మొక్కలను ఎండి పోకుండా ఉదయం సాయంత్రం కూలీలతో నీటిని పోయిస్తూ సంరక్షిస్తున్నారు. పంచా యతీ లో రైతులకు అవసరమైన టేకు మొక్కలు ఇంటి అవసరాలకు పూలు పండ్ల మొక్కలను ఇంటింటికి పంపినందుకు సిద్ధం చేస్తున్నారు. వాటిలో చింత వేప మందార గులాబీ ఉసిరి దాడిమ్మ బాదాం నేరేడు తదితర మొక్కలు ఉన్నాయి.

సాధు పరిషత్ మహాసభలకు ఆహ్వానం



నందిపేట్ ప్రభాతవార్త:
నందిపేట మండల కేంద్రంలోని స్థానిక కేదారేశ్వర ఆలయంలో ఈనెల 27 వా తేదీ నుండి ఒకటవ తేదీ వరకు జరిగే అఖిలాంధ్ర సాధు పరిషత్ 57వ వార్షికోత్సవ మహా సభలలో పాల్గొనాలని హైదరాబాదులోని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మరియు పియుసి చైర్మన్ ఆర్మూర్ ఎమ్మెల్యే నిజాంబాద్ జిల్లా అధ్యక్షులు ఆశన్న గారి జీవన్ రెడ్డి నివాసంలో ఇద్దరినీ మర్యాదపూర్వకంగా కలిసి అఖిలాంధ్ర సాధు పరిషత్ 57వ వార్షిక మహాసభలకు హాజరుకావాలని ఆహ్వాన పత్రికను మంగి రాములు మహరాజ్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్లు మీసాల సుదర్శన్ మగ్గరి హనుమాన్లు బంగారు సాయి రెడ్డి అడ్వకేట్ సాయి కృష్ణారెడ్డి సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

బోధన్‌ను జిల్లాగా ప్రకటించే వరకు ఉద్యమం ఆగదు

బోధన్,జనవరి ప్రభాతవార్త :
బోధన్ కేంద్రంగా ప్రత్యేక జిల్లాను ఏర్పాటు చేసేంత వరకు ఉద్యమం ఆగదని బార్ అసోసియేషన్ నాయకులు స్పష్టం చేశారు. బార్ అసోసియేషన్ అధ్వర్యంలో చేఎ డుతున్న రిలే నిరాహార దీక్షలు బుధవారానికి 17వ రోజుకు చేరుకున్నాయి. నేటి దీక్షలో అధ్యక్షులు గంగారెడ్డి, న్యాయవాదులు అర్జున్ రాందర్, హన్మంత్ రావు, లక్ష్మి నారాయణ లు కూర్చున్నారు. దీక్షను ఆమ్ ఆద్మీ పార్టీ పట్టణ అధ్యక్షులు జునైద్ అహ్మ ద్ ప్రారంభించారు. శిబిరంలో ఆయన మాట్లాడుతూ ప్రజల ఆకాంక్ష మేరకు బోధన్ ను జిల్లాగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థి జేఏసీ నాయకులు శివ కుమార్, జాడి సింగిల్ విండో మాజీ అధ్య క్షులు మల్లవరపు బాలస్వామి, వైతెపా నాయకులు సలీం, గంగా ప్రసాద్ అప్పా తదితరులు దీక్షలకు సంఘీభావం తెలి పారు. ఈ కార్యక్రమంలో నాయవాదులు ఈశ్వర్, టీ.శంకర్, దత్తాత్రి కులకర్ణి, గిరిధర్ రాజు, భానోత్ రమేష్, ధర్మయ్య, ప్రకాష్, అడ్లూరి శ్రీనివాస్, అజయ్, శేఖర్ లు పాల్గొన్నారు.

దేశాయిపేటలో రైతు అవగాహన సదస్సు

బాన్సువాడ రూరల్ జనవరి 4, ప్రభాతవార్త
దేశాయిపేటలో బుధవారం రైతు అవగాహన సదస్సు నిర్వహించారు. ఎఫ్.ఎం.సి.కంపెనీ ఆధ్వర్యంలో రైతు లను ఉద్దేశించి దేశాయిపేట ప్రజా వేదిక ప్రాంగణంలో ఎఫ్ ఎం సి ప్రోడక్ట్ గురించి అవగాహన కల్పిం చారు. ఇందులో భాగంగా వరి కాండము తోల్చుపురుగు పై రక్షణ గురించి రైతులకు పలు సూచనలు చేశారు ఎఫ్.ఎం.సి .కంపెనీ.ఏ ..మ్ .ఎమ్. చంద్రశేఖర్, ఎం.ఐ ఉదయ్ కుమార్, ఎస్.ఐ .ఓ హనుమంతరావు, రైతులకు మధ్యాహ్న భోజనం అందించారు. ఈ కార్యక్రమంలో రైతులు అధికారులు పెద్దలు పాల్గొన్నారు.

19 డిస్ట్రిబ్యూట్ కాలువకు మరమ్మతు

బాన్సువాడ రూరల్ జనవరి 4 ప్రభాతవార్త
దేశాయిపేట్ గ్రామ 19వ డిస్ట్రిబ్యూటర్ కాల్వకు బుధవారం మరమ్మత్తు పనులు చేపట్టారు. 19 వా.డిస్ట్రిబ్యూట్ కాలువ ఇరుపక్కల పంట పొలాలను దృష్టిలో పెట్టుకొని గ్రామపంచాయతీ సర్పంచ్ శ్రవణ్ కుమార్ గ్రామపంచాయతీ నిధులతో మరమ్మతు పనుల నిర్వహించినట్లు సర్పంచ్ ప్రభాతవార్తతో తెలిపారు. వేసవికాలం దృష్టిలో ఉంచుకొని పంట పొలాలకు నీరు సక్రమంగా వెళ్ళడానికి పారుదల కొరకు కృషి చేశారు. బీడీ వర్కర్స్ కాలనీలో నీరు చేరకుండా ముందస్తు జాగ్రత్త తీసుకున్నట్లు సర్పంచ్ వెల్లడించారు. దీంతో బీడీ వర్కర్స్ కాలనీవాసులు సర్పంచ్ కు ధన్యవాదములు తెలిపారు.

ఉత్తమ స్కూల్‌గా నలంద ఒలంపిక్ యాడ్ స్కూల్

ఆర్మూర్ రూరల్, ప్రభాతవార్త:
ఆర్మూర్ మండలం పెర్కిట్ గ్రామంలో గల ఎంఆర్ గార్డెన్ లో నిర్వహించినటువంటి ఎంఆర్ సి టీచర్ అవార్డ్స్‌లో బెస్ట్ టీచర్స్ అవార్డ్ ఫంక్షన్‌లో నలంద స్కూల్ కు ఆర్మూర్ మండల్‌లో బెస్ట్ అడ్మినిస్ట్రేషన్ అవార్డును దక్కించు కున్నందుకు నలంద స్కూల్ యాజ మాన్యానికి కృతజ్ఞతలు తెలియ జేశారు. ఎంఈఓ ప్రభుత్వ ఉపాధ్యాయుల ,ప్రధాన ఉపా ధ్యాయుల ఆధ్వర్యంలో సర్వేపల్లి రాధాకృష్ణ సావిత్రిబాయి పూలే జన్మదిన సందర్భంగా బెస్ట్ టీచర్, బెస్ట్ అడ్మినిస్ట్రేషన్ స్కూల్‌ను సన్మానించారు .ఈ కార్యక్రమంలో ఉత్తమ స్కూల్ అవార్డును కరస్పాండెంట్ ప్రసాద్‌ని డీఈఓ, తాసిల్దార్ ఎంపీపీ చేతుల మీదుగా ఈ అవార్డును దక్కి ంచుకున్నారు. ఈ సందర్భంగా కరెస్పాండెంట్ ప్రసాద్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అనే సంకల్పంతో తమ పాఠశాలలోని విద్యార్థులను విద్యార్థులతో తీర్చిదిద్దుతున్నాం అన్నారు. క్రీడారంగంలో విద్యార్థులను ఏకంగా రాష్ట్రస్థాయి జాతీయ స్థాయిలో తమ ప్రతిభ కన బరిచేలా విద్యార్థులకు ఇంతకుముందు ప్రస్తుతం తమ యాజమాన్యం ఎంతో కృషి చేస్తుందని తెలియజేశారు. కృషికి అవార్డును ఇచ్చినటువంటి జిల్లా విద్యాశాఖ ,మండల విద్యాశాఖ, అధి కారులకు, ఎంపిపిలకు కృతజ్ఞతలు తెలిపినారు. ఈ అవార్డు రావడానికి కృషి చేసిన ఉపాధ్యాయ బృందానికి విద్యార్థులు వారి తల్లిదండ్రులకు నలంద యజమాన్యం కృతజ్ఞతలు తెలిపారు.

విజ్ఞాన్ వికలాంగుల సేవా సమితి ఆధ్వర్యంలో డా.లూయిస్ బ్రెయిలీ జన్మదిన వేడుకలు

కామారెడ్డి ప్రభాతవార్త, జనవరి 4
విజ్ఞాన్ వికలాంగుల సేవా సమితి ఆధ్వర్యంలో బుదవారం మున్సిపల్ కార్యాలయం ఆవరణలో అంధుల అక్షర ప్రదాత డా. లూయిస్ బ్రెయిలీ 214వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. జన్మదినం సంద ర్భంగా కెక్‌కట్ చేసి బిస్కెట్ ప్యాకెట్లను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా విజ్ఞాన్ వికలాంగుల సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు చిప్ప దుర్గాప్రసాద్ మాట్లాడుతూ అందుల కోసం అహర్నిశలు కృషి చేసి లీఫీ బాషా కొనుక్కోన్న ఆ మహనీయునిలా మన సమాజం కోసం మనం కూడా కట్టుబడి ఉండాలని మన సంక్షేమం కోసం ఐక్యత చాటాలని దివ్యాంగులను కోరారు. మన చైతన్యం మనకే శ్రీరామ రక్ష ల ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో పంగ ఈశ్వర్, నితిశ్ రెడ్డి,కోండల్ రెడ్డి, బాలరాజు గౌడ్, రాజమౌళి, గాడి నర్సింలు, శంకర్, స్వామి, మల్లయ్య సిద్దిరాములు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీపీ, జెడ్‌పిటిసి

సదాశివనగర్, ప్రభాతవార్త, జనవరి 4
విద్యార్థులకు, ఉపాధ్యాయులు సులభ పద్ధతిలో బోధించాలని ఎంపీపీ గైని అనసూయ, జెడ్పిటిసి కమిలి నర్సింలు అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో మండల స్థాయి మౌలిక సామర్థ్యాల ప్రగతి, ఉపాధ్యాయ బోధన సామాగ్రి మేలను స్థానిక ఎంపీపీ గైని అనసూయ , జెడ్పిటిసి కమ్లి నర్సింలు, వైస్ ఎంపీపీ శ్రీనివాసరెడ్డి, స్థానిక సర్పంచ్ బద్దం శ్రీనివాసరెడ్డి, సొసైటీ చైర్మన్ కమలాకర్ రావు, ఎంఈఓ యోసేపు, ఎంపీటీసీ బీరయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వడ్ల రాజేందర్తో కలిసి ప్రారంభించారు. ఈ సంద ర్భంగా మండలంలోని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు బోధన సామాగ్రిని ప్రదర్శించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు మాట్లాడుతూ.... ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యా ర్థులకు సులభ పద్ధతిలో అర్థమయ్యే విధంగా విద్యా బోధన ఉండాలని ఉద్దేశంతో జిల్లాలోని మండలాల్లో మొట్టమొదటిసారి ఇలాంటి ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రతిభ చూపిన ఉపా ధ్యాయులను జిల్లా స్థాయికి ఎంపిక చేస్తామని అన్నారు. ఉపయోగపడే ప్రతి బోధన సామాగ్రిని ప్రతి పాఠశాలలో ఏర్పాటుచేసి విద్యార్థులకు అర్థమయ్యే పద్ధతిలో విద్యా బోధన చేస్తే, ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు న్యాయం జరుగుతుందని ఎంపీపీ అనసూయ జడ్పిటిసి కమ్లి నరసింహులు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి ప్రేమ్ దాస్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు , రాజేందర్, ఆనంద్, మురళి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ డ్రైవర్లకు అవగాహన

బిక్కనూర్, ప్రభాతవార్త:
మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో బుధవారం ఎస్సై గాంధీ గౌడ్, పట్టణ సర్పంచ్ తునికి వేణు లు కేజీ విల్ ట్రాక్టర్ ల డ్రైవర్లకు అవగాహన కల్పించారు. యాసంగి సీజన్ ప్రారంభ మైనందున రోడ్లపై కేజీవిల్ తో ట్రాక్టర్లను నడపవద్దని,నిబంధనలు కచ్చితంగా పాటించాలని ట్రాక్టర్ డ్రైవర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ గంగాల భూమయ్య, పోలీస్ సిబ్బంది, ట్రాక్టర్ డ్రైవర్లు, రైతులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ కూలీల సమస్యలు పరిష్కరించాలి

బోధన్, జనవరి ప్రభాతవార్త :
ఉపాధి హామీ కూలీల సమస్యలను పరిష్కరించాలని సీపీఐ బోధన్ నియోజకవర్గ కార్యదర్శి షేక్ బాబు డిమాండ్ చేశారు. పారదర్శకత పేరుతో గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నీరు గార్చే ప్రయత్నం జరుగుతుందని ఆరోపించారు. బుధ వారం మండలంలోని పంటకుర్ధు గ్రామంలో మహాత్మా గాంధీ గ్రామీ ణ ఉపాధి కూలీల బాధలను తెలుసుకోవడానికి రఫత్ బేగ్, మండల అధ్యక్ష,కార్యదర్శులు జయమ్మ, రాములు లతో కలిసి ఉపాధి హామీ కూలీలను కలవడం జరిగింది. ఈ సందర్భంగా షేక్ బాబు మాట్లాడుతూ పది హేను సంవ త్సరాల నుండి ఇదే కూలీ పని చేస్తున్న 350మందికి పైగా కూలీలు జాబ్ కార్డులతో పని చేస్తున్న వంద రూపాయలు కూలీ గిట్టుబాటు కావడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. కనీసం రెండు వందల రోజులు పనిదినాలతో పాటు, మూడు వందల యాభై రూపాయలు వేతనం ఇవ్వాలన్నారు. కమ్యూనిస్టులు పోరాడి సాధించుకున్న గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నీరుగార్చి, రద్దు చేయాలన్న ఆలోచనతో పారదర్శకత పేరుతో కూలీ పనిని డిజిటల్ విధానంలో అమలు చేయాలని యత్నం చేయడం సిగ్గు చేటన్నారు. అర్హులైన వారికి జాబ్ కార్డులు అందజేసి మూడు నెలల పాత బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో మండల పరిధిలో ఉన్న ఉపాధి హామీ కూలీలతో మండల కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు.

ఉరేసుకుని వివాహిత ఆత్మహత్య

భిక్కనూర్, ప్రభాతవార్త:
ఉరి వేసుకుని వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన పట్టణంలో బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం భిక్కూర్ పట్టణానికి చెందిన గంధం భార్గవి (26) గత కొంతకాలంగా కడుపు నొప్పితో బాధపడుతుంది. కడుపునొప్పి బాధ భరించలేక, జీవితంపై విరక్తి చెంది మంగళవారం రాత్రి ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది.బుధవారం ఉదయం గమనించిన కుటుంబీకులు భార్గవిని కిందకిదించి ఆసుపత్రికి తరలించారు. అప్పటికె మరిణించిందని వైద్యులు తెలుపడంతో పోలీసులకు సమాచారం అందించారు.విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సబ్ ఇన్స్పెక్టర్ ఆనంద్ గౌడ్ తెలిపారు.కాగా మృతురాలికి ఇద్దరు పిల్లలు ఉన్నారు.

నేడు బిచ్కుంద బంద్

బిచ్కుంద ప్రభాతవార్త

హిందూ సంఘాలు సోమాయప్ప స్వామి ఆధ్వర్యంలో అఖిలపక్ష నేతలు, బిచ్కుంద మండల పెద్దలు ,మండల యువకులు,భజరంగ్ దళ్, ఏబీవీపీ విద్యార్థి సంఘాలు, స్వచ్ఛంద సంస్థ, సేవ దళ్, విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాలు, వ్యాపార వాణిజ్య సంస్థలు, అందరూ స్వచ్ఛందంగా బందుకు పిలుపునివ్వడం జరిగినది అంతే కాకుండా హిందువు దేవి దేవతలను కించపరుస్తున్న మాట్లా డుతున్న బైరీ నరేష్, రేంజర్ల రాజేష్‌లపైన పీడీ యాక్ట్ చట్టం పెట్టాలని లేని యెడల హిందువుల మనోభావాలు దెబ్బతీసినట్టు మాట్లాడినందుకు వారిపై కఠిన చర్యలు తీసుకోలేకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హిందూ బంధువులు అందరూ తెలపడం జరిగినది ఈ కార్యక్రమంలో శ్రీ శ్రీ శ్రీ సోమలింగ శివచర్య మహా స్వామీజీ గారు, బీజేవైఎం బిచ్కుంద మండల అధ్యక్షులు విష్ణు గురు స్వామి, రామ్ మందిర్ చైర్మన్ హాజీ బాలరాజు గురు స్వామి, భూమి స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు ఉండే బస్వరాజ్,కర్క సంతోష్ గురు స్వామి, శంకర్ మిరిండా గురుస్వామి,భజరంగ్ దళ్ అధ్యక్షులు రాజేష్ చారి, బిజెపి సంతోష్ రెడ్డి, అఖిలపక్ష నేతలు, బిచ్కుంద మండల గ్రామ పెద్దలు, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

నిర్మాణ పనులు పరిశీలన

బోధన్,జనవరి4 ప్రభాతవార్త :

పట్టణంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మావతి పరిశీలించారు. బుధవారం మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్‌తో కలిసి పట్టణంలో పర్యటించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు పరిచిన మన ఊరు-మనబడి కార్యక్రమంలో భాగంగా 12,16వ వార్డులలో నిర్మించే పాఠశాల పనులను పరిశీలించారు. అనంతరం శక్కర్ నగర్ లో కొత్తగా నిర్మాణం చేపడుతున్న ఇంటీగ్రేటెడ్ మార్కెట్ సముదాయం పనులను పరిశీలించారు. అభివృద్ధి పనులను నాణ్యతతో చేపట్టి, నిర్ణీత సమ యంలో పనులు పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు, గుత్తే దారులకు ఆదేశించారు. డీఈఈ శివానందం, ఏఈ శ్రీనివాస్, ఈఈ దేవేందర్, కౌన్సిలర్ తూము శరత్ రెడ్డిలు వున్నారు.

ఆదర్శ పాఠశాలలో బోధనోపకరణాల మేళ

ఆర్మూర్ రూరల్, ప్రభాతవార్త

ఆర్మూర్ పట్టణంలో ఎఫ్ఎల్ఎన్.మౌలిక భాష గణిత సామర్థ్యాల సాధన కార్యక్రమం కు సంబంధించి వివిధ పాఠశాలల్లో ఉపాధ్యాయులు తయారుచేసిన బోధనోపకరణాల మేళ, స్థానిక ఆదర్శ పాఠశాల యందు ఏర్పాటు చేయడం జరిగింది .ఇట్టి కార్యక్రమం ప్రారంభోత్సవానికి మునిసిపల్ చైర్ పర్సన్ పండిత్ వినీత పవన్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ పండిత్ వినిత పవన్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు చాలా కష్టపడి బోధనోపకరణాలు తయారు చేశారని ఇవి పిల్లలకు చాలా ఉపయోగంగా ఉంటాయని ఉపాధ్యాయులని అభినందించారు. ఇట్టి కార్యక్రమంలో ఎంఈఓ రాజ గంగారం నోడల్ అధికారి వెంకట నరసయ్య స్థానిక ప్రిన్సిపల్ ప్రవీణ్ కుమార్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనరహరి, సీతయ్య, కవిత, హరిత, ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి ఏఎంసీ డైరెక్టర్ విరాళం

బిక్కనూర్, ప్రభాతవార్త:

పట్టణంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర ఆలయ అభివృద్ధికి మార్కెట్ కమిటీ డైరెక్టర్ పురం రాజమౌళి విరాళం అందజేశారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా మార్కెట్ కమిటీ డైరెక్టర్ దంపతులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ అభివృద్ధికి విరాళం అందజేసిన డైరెక్టర్‌ను ఆలయకమిటీ సభ్యులు పబ్బ నాగరాజు ఘనంగా సత్కరించి స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ నర్సింలు,ఆలయ అర్చకులు,కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

అదనపు కలెక్టర్ చంద్రమోహన్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన టీఎన్జీవోస్ బృందం

కామారెడ్డి ప్రభాతవార్త, జనవరి 4

కామారెడ్డి జిల్లా టీఎన్జీవోస్ అధ్యక్షులు శ్రీ నరాల వెంకట్ రెడ్డి అధ్యక్షతన కామారెడ్డి జిల్లా శాఖ బృందం తో కామారెడ్డి జిల్లా అదనకు కలెక్టర్ చంద్రమోహన్ ని మర్యాదగాపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు నరాల వెంకట్ రెడ్డి తో పాటు. జిల్లా కార్యదర్శి బి సాయిలు.. ఉపాధ్యక్షులు ఎంసీ పోచయ్య.. జాయింట్ సెక్రెటరీ గణేష్.. ఆర్గనైజింగ్ సెక్రటరీ సంతోష్ కుమార్, ఈసీ మెంబర్ శ్రీకాంత్ కామారెడ్డి రూరల్ తాలూకా కార్యదర్శి జుగల్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం రాజకీయంగా ఎదగాలి

ఎంఎస్పి జిల్లా అధ్యక్షుడు బాగయ్య

కామారెడ్డి ప్రభాతవార్త, జనవరి 4

మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు బుదవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ కార్యాలయం ఎదురుగా ఎంఎస్పి పార్టీ జెండాను కంది పద్మారావు, మాదిగ ఎమ్మెస్ పార్టీ కామారెడ్డి జిల్లా ఇన్చార్జ్, ఎమ్మెస్పీ పార్టీ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆరు బాగయ్య మాదిగ చేతుల మీదుగా జెండాను ఆవిష్కరించరు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల ఐక్యతను చటేఎందుకు మందకృష్ణ 2013లో ఎమ్మెస్పీ పార్టీనీ స్థాపించడం జరిగిందన్నారు. దానిలో భాగంగానే బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలని ఈ యొక్క పార్టీ ఉద్దేశం అన్నారు. పార్టీ స్థాపించి పది సంవత్సరాలు గడిచినది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు ఎమ్మెస్ పార్టీని బలోపేతం చేయాలని ప్రతి గ్రామంలో మండలాలలో, నియోజక వర్గాలలో, జిల్లా కేంద్రాలలో జెండా గద్దెలు నిర్మించి ఎమ్మెస్పీ పార్టీ నీ ముందుకు తీసుకువెళ్లే విధంగా అందరూ శ్రమించాలని

కోరుతున్నాము అన్నారు. తెలంగాణ ఎమ్మెస్పీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు తీగల ప్రదీప్ గౌడ్ నాయకత్వంలో అందరూ భాగస్వాములు కావాలని కోరుతున్నాము అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి కంటి పద్మారావు మాదిగ, ఎంఎస్పీ పార్టీ కామారెడ్డి జిల్లా ఇన్చార్జ్, ఎంఎస్పీ పార్టీ కామారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు సత్తి గారి లక్ష్మి , రాజా, హైమత్ మైమూద్, షాదుల్ పాల్గొన్నారు.

పిట్లంలో టిఎల్ఎం మేళా

పిట్లం ప్రభాతవార్త

పిట్లం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బోధన పకరణాల మేళాను నిర్వహించారు. పిట్లం మండలంలోని వివిధ పాఠశాలల ఉపా ధ్యాయులు తెలుగు. ఆంగ్లం.గణితం.సామాన్య శాస్త్రం సబ్జెక్ట్ లకి సంబంధించిన బోదనోపకరణలు తయారు చేసి ప్రదర్శించడం జరి గింది. మండల విద్యా శాఖ అధికారి దేవి సింగ్ మాట్లాడుతూ ఈ బొదనోపకరణలు పిల్లల కు విద్యాబోధన లోఎంతో తోడ్పాటును ఇస్తాయని సంతోషం వ్యక్తం చేశారు. పిల్లలు స్వయంగా ఈ బోదనోపకరణలు చూడడం.స్వయంగా వివిధ సబ్జెక్ట్‌కి సంబం ధించిన కృత్యాలు చేయడం.ద్వారా తొందరగా నేర్చుకుంటారు అని చెప్పారు. ముగింపు సమావేశంలో అత్యుత్తమ కనబరిచిన బోధనో పకరణల పాటశాలల ఉపాధ్యాయులకు బహుమతులు అందచేసి. జిల్లా స్థాయి ప్రదర్శనకి ఎంపిక చేయడం జరిగిందని మండల విద్యాశాఖ అధికారి దేవి సింగ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ కవితా విజయ్. వైస్ ఎంపీపీ లక్ష్మారెడ్డి. స్థానిక సర్పంచ్ జొన్న విజయ శ్రీనివాస్ రెడ్డి. తాహసిల్దార్ రామ్మోహన్ రావు. మండల

నోడల్ అధికారి విఠల్, వివిధ కాంప్లెక్స్ నోడల్ అధికారులు గణేష్ రావ్. శ్రీనివాస్.హెమ్ సింగ్. ప్రధానోపాధ్యాయులు వేదశ్రీ హరి సింగ్.వివిధ పాఠశాలల ప్రధానోపధ్యాయులు ఉపాధ్యాయులు. మండల సి.ఆర్.పిలు తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు ఎంబ్రాయిడరీ శిక్షణ

ప్రభాతవార్త/కోటగిరి :

మగ్గం వర్క్ పై శిక్షణ పొంది వారి ప్రతిభను కనబరిచిన మహిళలకు వికలాంగుల కళ్యాణ వేదిక ఆధ్వర్యంలో బుధవారం సర్టిఫికెట్లను ప్రధానం చేశారు.కోటగిరి మండలకేంద్రంలోని శ్రీ శక్తి భవనంలో 45 రోజులుగా వికలాంగుల కళ్యాణ వేదిక ఆధ్వర్యంలో మహిళల ఎంబ్రాయిడరీ శిక్షణ కేంద్రం బుధవారం ముగియడంతో నిర్వహకులు, మహిళలు వీడ్కోలు సమావేశం ఏర్పాటుచేశారు.ఈ సమావేశంలో 45 రోజులుగా శిక్షణ పొంది నేర్చుకున్న మహిళలు ఎంబ్రాయిడరీ వర్క్‌పై గల నైపుణ్యాన్ని హాల్‌లో ప్రదర్శించారు. అనంతరం ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కోటగిరి ఉప సర్పంచ్ నిలోఫర్ ఫాతిమా చేతుల మీదుగా శిక్షణ పొందిన మహిళలకు కో ఆర్డినేటర్ రమేష్,ఫ్యాకల్టీ నాగరాణి లతో కలిసి సర్టిఫికెట్లను అందజేశారు. ఏర్పాటు చేసిన సభలో కో ఆర్డినేటర్ రమేష్ , ఫ్యాకల్టీ నాగరాణి మాట్లాడుతూ మహిళలు ఖాళీగా ఉన్న సమయంలో ఈ వర్క్ పై ప్రాధాన్యత చూపిస్తూ గ్రామాలలో మహిళలకు చైతన్యపరచాలని తెలిపారు. అనంతరం శిక్షణ పొందిన

మహిళలు ఎంబ్రాయిడరీ ఫ్యాకల్టీ నాగరాణి,వికలాంగుల కళ్యాణ వేదిక కో ఆర్డినేటర్ రమేష్ ను శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది కృష్ణవేణి,జ్యోతి,గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు కులకర్ణి అనిల్,మహిళలు ఉన్నారు.

విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాట వేయాలి

రెంజల్ ప్రభాతవార్త జనవరి 4 :

విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాట వేసేందుకై ,విద్యార్థుల విద్య బోధన ప్రమాణాల పై చర్చించి, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు మరింత కృషి చేయాలని ఉపాధ్యాయులను ఎస్ ఎంసి చైర్మన్ నాగరాజు కోరారు. బుధవారం తెలంగాణ మోడల్ స్కూల్లో ప్రిన్సిపల్ బలరాం అధ్యక్షతన ఎస్ఎంసి కమిటీ సభ్యులు ఉపాధ్యాయులతో సమావేశాన్ని నిర్వహించారు. విద్యార్థుల సౌక ర్యాలు కోసం మౌలిక వసతులకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఉదయం సాయంత్రం వేళలో బస్సు వేళల వివరాలను కూడా తెలపడం జరిగింది. పాఠశాలలోని ఆరు, ఏడు, ఎనిమిది తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మొదటి, రెండవ స్థానము నిలిచిన విద్యార్థులకు బ్యాచ్ లను అందజేశారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, ఉపాధ్యాయులు కలిసి భోజనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్



షీలా, కమిటీ సభ్యులు రామకృష్ణ ,ఇస్మాయిల్, సాయిలు, గంగామణి ,ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

సిరికొండ, ప్రభాతవార్త

ఒకటవ తరగతి నుంచి విద్యార్థులకు అర్థమయ్యేరీతిలో విద్య బోధన చేసయడం ద్వార ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దడంలో ఉపా ధ్యాయుల పాత్ర కీలకమని జిల్లా ఎఫ్ఎల్ఎం (తొలిమెట్టు) కో ఆర్డినేటర్ రామారావు అన్నారు. బుధవారం సిరికొండ మండల కేంద్రంలోని ఎస్టీ ఆశ్రమ పాఠశాలలో నిర్వహించిన టిఎల్ఎం మేలకు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎఫ్ఎల్ఎం జిల్లా కో ఆర్డినేటర్ రామారావు మాట్లాడుతు.సమాజంలో ఏ రంగంలో రానించలన్న. తొలిమెట్టు అయిన విద్యార్థి దశ (పునాది) చాలా కీలక మని. అందు వల్ల విద్యార్థి చదువుల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర ఉంటుందని అయన గుర్తు చేశాడు. భారతదేశంలో ప్రాథమిక విద్య, సెకండరి విద్య అనే రెండు రకాల విద్య బోధన (పునాది) ఎలా ఉన్నదని తెలుసుకోవడానికి. ప్రభుత్వం ఎన్సిఆర్టి ద్వార ప్రతి మూడు సంవత్సరాలకు ఒక్క సారి లెక్కలు, స్థానిక బాషాల పైన విద్యార్థుల చదువు ఎలా కొన సాగుతుంది తెలుసుకోవడానికి. నేషనల్ అచ్చివ్ మెంట్ సర్వే (ఎన్ఎఎస్) 2017 లో ప్రభుత్వం నిర్వహించింది. 2020 వ సంవ త్సరంలో జరగవలసిన సర్వేను కరోన కారణంగా ప్రభుత్వం వాయిదా వేసింది.2021 సంవత్సరంలో నిర్వహించిన సర్వేలో. దేశంలో 8,5,3 తరగతులకు చెందిన వంద మంది విద్యార్థులను

ఎంపిక చేసుకుని పరీక్ష నిర్వహించగా 80 శాతం మంది విద్యా ర్థులు చదవడంలో వ్రాయడంలో పూర్తిగా వెనుకబడి ఉన్నారు. ఈ విద్యార్థులు పై చదువులకు వెళ్లిన యెడల పరిస్థితి ఎలా ఉంటుం దని అయన ఆవేదన వ్యక్తం చేశారు.అందు వల్ల మొదటి తరగతి నుంచి విద్య బోధన పటిష్టంగా ఉండాలని అయన ఉద్బోధించారు. అనంతరం మండల విద్యాధికారి శ్రీనివాస్ మ్లట్లాడుతు. ఉపాధ్యాయుల కొరత వల్ల. మండలంలో 30 గ్రామ పంచాయతిలల్లో గల పాఠశాలలకు 23 పాఠశాలల్లో ఒక్క ఉపాధ్యాయుడి చేత విద్య బోధన చెప్పిస్తున్నామని. అయిన ఉపాధ్యాయులు టిఎల్ఎం మేల కోసం వివిధ రకాలుగా ప్రాక్టికల్ రూపల్లో మెటీరియల్ తయ్యారు చేయడం గొప్ప విషయమన్నారు. అనంతరం జడ్పీటీసీ మాన్సింగ్ నాయక్,ఎస్టీ ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపల్ కల్పన ప్రసంగించారు. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రదర్శన పలువురిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో సిరికొండ సర్పంచ్ రాజరెడ్డి, గడ్కోల్ సర్పంచ్ దేవగౌడ,పీఆర్టియు మండల అధ్యక్షులు నరహరి, ప్రధాన కార్యదర్శి మోజిరాం,మోడల్ పాఠశాల ప్రిన్సిపల్ సునిత,తపస్ జిల్లా కార్యవర్గ సభ్యులు రాచర్ల గంగాధర్,మండల అధ్యక్షులు నర్సింగ్ రావు, ప్రధాన కార్యదర్శి శ్రీధర్, గౌరవ అధ్యక్షుడు మోతిరామ్, వివిధ గ్రామాల ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పిఆర్టియు క్యాలెండర్ ఆవిష్కరణ

సదాశివనగర్ ప్రభాతవార్త, జనవరి4

సదాశివనగర్ మండల కేంద్రంలో బుధవారం పిఆర్టియు క్యాలెండర్ను ఎంపీపీ గైని అనసూయ, జెడ్పీటిసి కమ్మి నరసింహులు, పిఆర్టియు మండల అధ్యక్షుడు గాదారి రాజిరెడ్డి లుఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పోరాటానికై నిరంతరం కృషి చేస్తున్న పిఆర్టియును అభినందించాల్సిందేనన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గాదారి శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ బద్దం శ్రీనివాస్ రెడ్డి, ఎంఈఓ యోసప్, విండో చైర్మన్ కమలాకర్ రావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వడ్ల రాజేందర్, ఎంపీటీసీ బీరయ్య, వీడిసి చైర్మన్ రాజు, పిఆర్టియు మండల ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, పిఆర్టియు నాయకులు రామ్మోహన్, వీర మహేందర్, బసంత్ రాజ్, ఇస్మాయిల్, శంకర్ రెడ్డి బాలకిషన్, లక్ష్మీ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కవితను కలిసిన బోధన్ నాయకులు

బోధన్,జనవరి4 ప్రభాతవార్త :

నిజామాబాద్ ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ను బుధవారం రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లోని ఆమె నివాసంలో బోధన్ బీఆర్ఎస్ నాయకులు ఎన్డిసిసిబి డైరెక్టర్ గిర్దావర్ గంగారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వీఆర్ దేశాయ్, రైతుబంధు మాజీ కోఆర్డినేటర్ బుద్దె రాజేశ్వర్, సీనియర్ నాయకులు రవి కిరణ్, పార్టీ మండల అధ్యక్షులు గోగినేని నరేంద్రబాబు, ప్రధాన కార్యదర్శి సుదర్శన్, భవాని పేట్ సర్పంచ్ కృష్ణ ప్రసాద్ లు మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు.

టాయిలెట్ల నిర్మాణానికి భూమి పూజ

రెంజల్ ప్రభాతవార్త జనవరి 4 :

మండలంలోని సాపూర్ ఉర్దూ మీడియం పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం టాయిలెట్ల నిర్మాణానికి భూమి పూజ చేసినట్లు సర్పంచ్ ఎక్కడ పాషా తెలిపారు. బుధవారం పాఠశాల ఆవరణలో మన ఊరు- మనబడి నిధుల నుండి 8 లక్షల రూపాయలు మంజూరైనటువంటి వాటితో మరుగుదొడ్ల నిర్మాణం పనులను కోసం భూమి పూజ చేసినట్లు ఆయన తెలిపారు. నిధులు మంజూరు చేయించినటువంటి ముఖ్యమంత్రి కేసీఆర్ కు, ఎమ్మెల్యే షకీల్ కు, ఎమ్మెల్సీ కవితకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ హైమద్, టిఆర్ఎస్ ఉపాధ్యక్షుడు హాజీ ఖాన్, నాయకులు సాయిలు, మోయిన్, నరేష్, ప్రశాంత్ ,గంగాధర్ ,ఇమ్రాన్ ఉన్నారు.

విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన

రెంజల్ ప్రభాతవార్త జనవరి 4 :

ఇటీవల కాలంలో జరుగుతున్న సైబర్ నేలపట్ల విద్యార్థులు కూడా అవగాహన కలిగి ఉండాలని అటాచ్ ఎస్సై నారాయణ సింగ్ అన్నారు. రెంజల్ మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపాల్ బలరాం అధ్యక్షతన విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల బుధవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సైబర్ నేరల పట్ల అవగాహన కలిగి ఉంటే విద్యార్థుల తల్లిదండ్రుల యొక్క మొబైల్ ఫోన్లకు గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే , అకౌంట్లకు సంబంధించిన వివరాలు కానీ గొప్పంగా ఉంచి, సైబర్ నేర నియంత్రణకు కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్, ప్రవీణ్ విద్యార్థులు తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్సీ కవితకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

గాంధారి, ప్రభాతవార్త

బుధవారం హైదరాబాద్ బంజరహిల్స్‌లో, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నివాసంలో, ఎల్లారెడ్డి శాసనసభ్యులు జాజాల సురేందర్ సమక్షంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా శాసనమండలి సభ్యురాలు కల్వకుంట్ల కవితకు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన గాంధారి ఎంపిపి రాధా బలరాం నాయక్, వైస్ ఎంపీపీ భజన్ లాల్, సితాయపల్లి ఎంపిటిసి సుచిత్ర, మాతుసంగం ఎంపిటిసి రాములు, గండిపేట్ ఎంపీటీసీ బుసా సారిక, బూర్గుల్ ఎంపీటీసీ నాగమణి, గౌరారం ఎంపిటిసి ఉమారాణి, పోతంగల్ ఎంపీటీసీ పరెంగన్ హేమ్లా నాయక్, దుర్గా ఎంపిటిసి పిర్యా, గుర్జాల్ ఎంపీటీసీ మరిబాయి, పేట్ సంగెం ఎంపీటీసీ మంగమ్మ,నాయకులు భాదవత్ శ్రీనివాస్, యువ నాయకులు నెహ్రూ, మెగావత్ పండిత్, బుసా తేజ, మోతీరాం, పాల్గొన్నారు.

అర్సపల్లి ఆర్వోబికి రూ.137.50కోట్లు మంజూరు

కేంద్రం వాటా రూ.127.50 కోట్లు

ఎంపీ అర్వింద్ వెల్లడి

(నిజామాబాద్ ప్రతినిధి– ప్రభాతవార్త)

మన్మాడ్ సికింద్రాబాద్ రైల్వే లైన్ మధ్య ఎల్సీ నంబరు 191 అర్సపల్లి వద్ద నాలుగు లేన్ల ఆర్వోబీ నిర్మాణానికి అవసరమైన రూ.137.50 కోట్ల మంజూరుకు కేంద్ర ప్రభుత్వం అంగీకరించిందని, తెలంగాణ ప్రభుత్వం వెంటనే పరిపాలన అనుమతులు మంజూరు చేయాలని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ఎంపీ అర్వింద్ బుధవారం ఓ పత్రిక ప్రకటనలో కోరారు. ఆర్వోబీ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం గత రెండేళ్లుగా కాలయాపన చేస్తుందని ఆరోపించారు. గత రెండు సంవత్సరాలుగా తాను చేస్తున్న వరుస విజ్ఞప్తులతో కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించి, సేతు బంధన్ పథకం కింద రూ.127.50 కోట్లు మంజూరు చేసిందన్నారు. అర్సపల్లి వద్ద 4 లేన్ల ఆర్వోబీ నిర్మాణానికి సంబంధించి రైల్వే పనులకు రూ.12 కోట్లు, అప్రోచ్ రోడ్ల నిర్మాణానికి రూ.115.50 కోట్లు మొత్తముగా రూ.127.50 కోట్ల నిధులను కేంద్ర ప్రభుత్వం ఇవ్వడం జరిగిందని వివరించారు. అప్రోచ్లు, బ్రిడ్జి నిర్మాణాలు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా చేపట్టాలని, నిధులు మాత్రం కేంద్ర రవాణా, జాతీయ రహదారుల శాఖ నుంచి విడుదలవుతాయని ఆయన పేర్కొన్నారు. ఇకనైనా ఆర్ అండ్ బీ మంత్రి ప్రశాంత్ రెడ్డి స్పందించి ఆర్వోబీ నిర్మాణానికి సంబంధించిన పరిపాలన అనుమతులు రాష్ట్ర ప్రభుత్వం నుంచి త్వరగా వచ్చేలా కృషి చేయాలని కోరారు. ఆర్వోబి నిర్మాణానికి నిధులు విడుదల చేసిన కేంద్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఉచిత కంటి అద్దాలు పంపిణీ

ఎల్లారెడ్డి,జనవరి 4 (ప్రభాతవార్త)

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గ కేంద్రంలో మదన్ మోహన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గత వారం బాలా గౌడ్ ఫంక్షన్ హాల్ లో ఉచిత కంటి శిబిరం నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా బుధవారం ఎల్లారెడ్డి తైసిల్దార్ కార్యాలయం ఎదురులో గల తెలంగాణ భవన్ నందు ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధిలో నీ ప్రజలకు డాక్టర్ల సూచన మేరకు అవసరమున్న వారికి ఉచిత కంటి అద్దాలు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ పంపిణీలో భాగంగా 500 మందికి ఉచిత కంటి అద్దాలు ఇవ్వడం జరిగింది. రానున్న వారం రోజుల్లో ఎల్లారెడ్డి మండల గ్రామ ప్రజలకు ఉచిత కంటి అద్దాలు వారి గ్రామాలకు వెళ్లి పంపిణీ చేస్తామని తెలియచేసారు. ఉచిత కంటి వైద్య శిభిరం ఏర్పాటు చేసి ఉచితంగా కంటి అద్దాలు అందించిన మదన్ మోహన్ కు మరియు ట్రస్ట్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. మదన్ మోహన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చేస్తున్న ఉచిత సేవ కార్యక్రమాలు మరువలేనివని ప్రజలు గుర్తుచేసుకున్నారు.

ఎల్లమ్మ ఆలయ నూతన కమిటీ ఎన్నిక

నందిపేట ప్రభాతవార్త :

నందిపేట మండలంలోని ప్రసిద్ధ దేవాలయం అయినటువంటి కొండాపురం ఎల్లమ్మ ఆలయ కమిటీ ఎన్నిక నిర్వహించడం జరిగింది ఆలయ ఆవరణలో గ్రామస్తులు సమావేశమై ఆలయ కమిటీ చైర్మన్ గా సుంకరి సంతోష్ మరియు సభ్యులగా గంగారం ఎర్రోళ్ల నరసయ్య నత్తి నాగభూషణం మర్రిపల్లి పోశెట్టి బోదాసు సునీత మహేష్ కులకర్ణి లను కమిటీ గా ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా నూతన చైర్మన్ సుంకరి సంతోష్ మాట్లాడుతూ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి సహకారంతో గ్రామస్తులందరిని కలుపుకుని ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని ఈ అవకాశం ఇచ్చిన ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డికి మరియు గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ ఈఓ శ్రీ రామ్ రవీందర్ మరియు కమల మరియు ఎంపీపీ సంతోష్ , సర్పంచ్ కొల్కొండ చిన్న సాయన్న, ఎంపీటీసీ గోదావరి ప్రవీణ్ గౌడ్. ఉప సర్పంచ్ సాగర్ మాజీ సర్పంచ్ ధర్మన్న గ్రామ అభివృద్ధి కమిటీ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సైబర్ సురక్షిత జాతీయ భద్రతపై అవగాహన సదస్సు

మాక్లూర్, ప్రభాతవార్త

మాక్లూర్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలో బుధవారం రోజు ఎస్సై యాద గౌడ్ సమక్షంలో సైబర్ సురక్షిత జాతీయ భద్రత అన్న అంశం మీద పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఇప్పటి సమాజంలో పిల్లలు సెల్ ఫోన్ లో గేమ్స్ ఆడి అకౌంట్స్ లో డబ్బులను కోల్పోకుండా తర్వాత జరిగే అనర్థాలు అలాగే ఇంస్టాగ్రామ్ యాప్ ద్వారా వయసులో గల అమ్మాయిలు చేతిలో అబ్బాయిలు మోసపోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వివిధ నేరాలను అరికట్టడం కోసం ఏ మాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే 1930నెంబర్ కి ఫోన్ చేయాలి.అని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ విజయబాబు, రవీందర్,పాఠశాల సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

పోతంగల్ జడ్పిహెచ్ఎస్ బ్యాచ్‌కి సన్మానం

ప్రభాతవార్త/పోతంగల్

పోతంగల్ మండల కేంద్రంలోని అయ్యప్ప సెవ సమితి అధ్వర్యంలో సామూహిక మహపడి పూజలో గత ఏడు సంత్సరాలుగా అయ్యప్ప అతి ఇష్టమైన పంచామృతం అభిషేకం దాతలు గా నిలుస్తున్న 2002 జడ్ పి హెచ్ ఎస్ స్కూల్ బ్యాచ్ వారికి అయ్యప్ప సేవ సమితి సభ్యులు సన్మానించారు. ఈ సందర్భంగ అయ్యప్ప స్వాములు ప్రతి ఒక్కరి పైన ఆ ఈశ్వరుడి కృపా కటాక్షములు వారిపై ఉండాలని . దీవించారు. ఈ కార్యక్రమంలో సుధం శంకర్,తుకారాం, ఎంపీటీసీ వీరేశం, నరేష్ గౌడ్ డాక్టర్ రమేష్ తదితరులు ఉన్నారు.

విద్యాశాఖ బోధనాభ్యాస ఉపకరణాల ప్రదర్శన

మాక్లూర్ ప్రభాతవార్త

మండలంలోని బోర్గం(కే) ప్రాథమిక పాఠశాలలో బుధవారం మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో మండల స్థాయి టిఎంఎల్ మేల నిర్వహించడం జరిగింది. ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులందరూ వివిధ రకాల టిఎంఎల్ రూపొందించుకొని వచ్చి ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జెడ్పి చైర్మన్ దాదన్నగారి విఠల్ రావు మరియు ఎంపీపీ మస్తా ప్రభాకర్, డీఈవో దుర్గాప్రసాద్ హాజరయ్యారు. జెడ్పి చైర్మన్ మాట్లాడుతూ విద్యార్థులకు అర్థమయ్యే విధంగా వివిధ రకాల మెలుకువలతో బోధించుటకు తయారు చేసిన పరికరాలు బాగున్నాయని ఇలా కూడా విద్యార్థులకు తొందరగా అర్థమయ్యే విధంగా బోధించవచ్చని ఇదే పద్ధతిని జిల్లాలోని అన్ని పాఠశాలల్లో అమలయ్యేలా చూడాలని జిల్లా విద్యాశాఖ అధికారికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ రాయ్ సింగ్, మండల విద్యాశాఖ అధికారి రాజా గంగారెడ్డి, ఎంపీడీవో క్రాంతి కుమారి, పిఆర్టియు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు లక్ష్మీనారాయణ,చిలుక శ్రీనివాస్, ప్రధాన ఉపాధ్యాయులు రత్నాకర్ రావు, వసుంధర మేడం, పండిత్ పరిషత్ నాయకులు రమణాచారి, ఉపాధ్యాయులు రాజారాం, పోతన్న, కృష్ణారావు, శ్రీనివాస్ గౌడ్, సంజీవ్, రాజేందర్ మండలంలోని ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పయ్యావుల రాములుది ప్రభుత్వ హత్యే

- కుటుంబానికి 25 లక్షల ఎక్స్ గ్రేయేష ప్రకటించాలి
- మాస్టర్ ప్లాన్ ను ఇండస్ట్రియల్ జోన్ గ్రీన్ జోన్ వెంటనే రద్దు చేయాలి
- రైతులు ఎవరు కూడా ఆత్మహత్య చేసుకోవద్దు
- మాజీ మంత్రి, మాజీ మండలి ప్రతిపక్ష నేత మహమ్మద్ షబ్బీర్

కామారెడ్డి ప్రభాతవార్త, జనవరి 4

కామారెడ్డి మున్సిపల్ పరిధిలో ఏర్పాటు చేస్తున్న ఇండస్ట్రియల్ జోన్ లో తనకున్న వ్యవసాయ భూమి పోతుందన్న మనస్థాపంతో అడ్లూరు ఎల్లారెడ్డి గ్రామానికి చెందిన పయ్యావుల రాములు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడడం చాలా బాధాకరం అని వారి కుటుంబానికి తాను ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నానని మాజీ మంత్రి, మాజీ మండలి ప్రతిపక్ష నేత మహమ్మద్ షబ్బీర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పయ్యావుల రాములు ది ముమ్మాటికి ప్రభుత్వ హత్యే నని మృతుడు రాములు కుటుంబానికి 25 లక్షల ఎక్స్ గ్రేయేష ప్రభుత్వం ప్రకటించాలన్నారు. కామారెడ్డి పట్టణంలో మాస్టర్ ప్లాన్ ను ఇండస్ట్రియల్ జోన్ గ్రీన్ జోన్ ను వెంటనే రద్దు చేయాలన్నారు. రైతులు కామారెడ్డి జిల్లా కేంద్రంలో గత కొంతకాలంగా మాస్టర్ ప్లాన్ కు వ్యతిరేకంగా ఆందోళన చేస్తున్న, కనీసం అధికార పార్టీ నాయకులు స్పందించను కూడా స్పందించ లేదన్నారు. వారికి హామీ ఇవ్వడం ఇవ్వలేదన్నారు. ఈ నియంత ప్రభుత్వానికి ఎంత మంది రైతుల ప్రాణాలు పోయిన తర్వాత కళ్ళు తెరుస్తుందనీ ఈ సందర్భంగా ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మాస్టర్ ప్లాన్ రద్దు చేసే వరకు అధికార పార్టీ ఎమ్మెల్యేలను మంత్రులను ఎక్కడికక్కడ అడ్డుకుంటామన్నారు. రైతులు ఎవరు కూడా ఆత్మహత్య చేసుకోవద్దని ధైర్యంగా ఉండాలని మాస్టర్ ప్లాన్ రద్దు అయ్యే వరకు నేను ముందుండి పోరాటం చేస్తానని అన్నారు.

బూత్ మహాసమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

- పూర్తి స్థాయి బూత్ కమిటీలే పార్టీ పటిష్టతకు పునాదులు
- బీజేపీ కామారెడ్డి అసెంబ్లీ ప్రభారి నేమలికొండ వేణు మాధవ్
- బీజేపీ కామారెడ్డి పాలక్ సుహాసిని రెడ్డి

కామారెడ్డి ప్రభాతవార్త, జనవరి 4

తెలంగాణ లోని అన్ని నియోజకవర్గాల్లో వచ్చే 7 వ తారీకు జరిగే బూత్ సమ్మేళనం కార్యక్రమ విజయవంతం కోసం బుధవారం కామారెడ్డి లోని రాజారెడ్డి గార్డెన్స్‌లో కామారెడ్డి అసెంబ్లీ పదాధికారుల సమావేశం నిర్వహించరు. ఈ సందర్భంగా బీజేపీ కామారెడ్డి పాలక్ సుహాసిని రెడ్డి మాట్లాడుతూ 7 వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకర్గాల్లో బూత్ మహా సమ్మెలనం ను నిర్వహించనున్నారు అని, ఈ కార్యక్రమంలో పాల్గొన్న బూత్ కార్యకర్తలతో బీజేపీ జాతీయ అధ్యక్షుడు జే పి నడ్డ వర్చువల్ గా మాట్లాడతారని, కావున ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ అన్నారు. బీజేపీ కామారెడ్డి అసెంబ్లీ ప్రభారి నేమలికొండ వేణు మాధవ్ మాట్లాడుతూ పూర్తి స్థాయి బూత్ కమిటీ లే పార్టీ పటిష్టతకు పునాదులనీ అందుకే బీజేపీ బూత్ స్థాయి లో పార్టీ పటిష్టతకు పార్టీ దృష్టి సారించింది అని, బూత్ స్థాయి కార్యకర్తలతో జాతీయ అధ్యక్షుడు మాట్లాడటం బీజేపీ లోనే సాధ్యం అని అన్నారు.

దివ్యాంగుల పథకాలు పగడ్బందీగా అమలు చేస్తాం

జిల్లా సంక్షేమ అధికారి రమ్య

కామారెడ్డి ప్రభాతవార్త, జనవరి 4

దివ్యాంగుల కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలను జిల్లాలో పగడ్బందీగా అమలు చేస్తాం అని జిల్లా సంక్షేమ అధికారి రమ్య అన్నారు. కామారెడ్డి జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా సంక్షేమ శాఖ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన 214 వ లూయీ బ్రెయిలీ జన్మదిన వేడుకలు -2023 కార్యక్రమంలో పాల్గొన్న ట్రైనీ కలెక్టర్ శివేంద్ర ప్రతాప్. బుదవారం జిల్లా సంక్షేమ శాఖ అధ్వర్యంలో లూయీ బ్రెయిల్ జన్మ దిన వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా విచేసిన ట్రైనీ కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ అందుల కోసం లూయీ బ్రెయిలీ లిపి ని కనుగొనడం నేడు వారిని స్మరించుకోవడం చాలా ఆనందదాయకమన్నారు. జిల్లా సంక్షేమ అధికారి రమ్య మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం తరుపున తీసుకువచ్చిన పథకాలు జిల్లాలో పగడ్బందీగా అమలు చేస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో నేషనల్ ఫెడరేషన్ అఫ్ ది బ్లైండ్ ప్రెసిడెంట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ హరిసింగ్, జిల్లా సంక్షేమాధికారి రమ్య , పి.డి మెప్మా శ్రీధర్ రెడ్డి,జిల్లా సంక్షేమ శాఖ ఆధికారులు భరత్, పాషా , ఎఫ్ ఆర్ ఓ రేష్, విజ్ఞాన్ వికలాంగుల సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు చిప్ప దుర్గాప్రసాద్, జిల్లా దివ్యాంగుల కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

మానవత్వాన్ని చాటిన అయ్యప్ప స్వామి జలిగామ సూర్య మోహన్

కామారెడ్డి ప్రభాతవార్త, జనవరి 4

కామారెడ్డి జిల్లా సదాశినగర్ మండలం ధర్మారావు పేట గ్రామానికి చెందిన భూమవ్వ (33) కు బి పాజిటివ్ రక్తం అవసరం కావడంతో వారికి కుటుంబ సభ్యులు అందుబాటులో లేకపోవడం, రక్తనిధి కేంద్రాలలో వారికి కావలసిన రక్తం లభించకపోవడంతో రెడ్ క్రాస్ జిల్లా, ఐవిఎఫ్ తెలంగాణ రాష్ట్ర రక్తదాతల సమన్వయకర్త డాక్టర్ బాలు, కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షుడు డాక్టర్ వేదప్రకాష్ ను సంప్రదించడంతో పట్టణ కేంద్రానికి చెందిన వ్యాపారి అయ్యప్ప స్వామి జలిగామ సూర్య మోహన్‌కు ఈ విషయాన్ని తెలియ జేయడంతో, శబరిమల అయ్యప్ప స్వామి దర్శనానికి బయలు దేరుతుండగా ఈ విషయాన్ని తెల్పడంతో మానవతా దృక్పథంతో వెంటనే స్పందించి కామారెడ్డి బ్లడ్ సెంటర్లో రక్తదానం చేసి ప్రాణదాతగా నిలిచారు. ఆపదలో ఉన్నవారికి సహాయం చేయడం అంటే ఆ సేవ భగవంతునికి చేసిన సేవతో సమానమే అని రక్తదాత జలిగామ సూర్య మోహన్ కు తెలంగాణ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా, రెడ్ క్రాస్ జిల్లా అధ్యక్షులు,జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. కరోనా సమయంలో 03 యూనిట్ల ప్లాస్మాను అందజేసి ప్రాణదాతగా నిలిచారు.ఈ కార్యక్రమంలో కెబిఎస్ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది జీవన్,సంతోష్ లు తదితరులు పాల్గొన్నారు.

తొలితరం మహిళల అభ్యున్నతికి పునాదివేసిన మానవతావాది సావిత్రిబాయి పూలే

సిరికొండ, ప్రభాతవార్త

తొలి తరం మహిళ, చైతన్య కిరీటం కులతత్వం అస్పృశ్యత పైన,స్త్రీల అభ్యున్నతికి తోడుపడి, మహిళల హక్కుల పరిరక్షణ కోసం సామాజిక బాధ్యతగా భావించి ప్రాణత్యాగానికి సిద్ధపడిన ఉద్యమకారిని, సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని మంగళవారం రోజు మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సీతాదేవి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తూంపల్లి ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సైరా సత్యం ఆమె చిత్రం పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల కేంద్రంలోని సత్యశోధక్ పాఠశాలలో సత్యశోధక్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ రావుట్ల నర్సయ్య ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

తుంపల్లిలో ఉచిత వైద్య శిబిరం

సిరికొండ,ప్రభాతవార్త 3

మండలంలోని తూంపల్లి గ్రామానికి చెందిన 2010–11 పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఏర్పాటుచేసిన హెల్పింగ్ హార్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 5వ తేదీన తూంపల్లి గ్రామపంచాయతీలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారని, ఇట్టి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. జిల్లా కేంద్రానికి చెందిన ప్రతిభా హాస్పిటల్ వైద్య బృందం ఉదయం పది గంటల నుండి సాయంత్రం మూడు గంటల వరకు ఈ వైద్య శిబిరాన్ని నిర్వహిస్తారని, ఇందులో ఈసీజీ,బీపీ షుగర్, రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేస్తారని వారు తెలిపారు. అదేవిధంగా రక్తదాన శిబిరం కూడా నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ధర్పల్లి సీఐ బాణావత్ సైదా,స్థానిక ఎస్సై నర్సింలు హాజరవుతారని వారు తెలిపారు. కార్యక్రమంలో హెల్పింగ్ హార్ట్ ఫౌండేషన్ సభ్యులు శ్రీకాంత్ మహేష్ ప్రశాంత్ వినోద్ రవి తదితరులు పాల్గొన్నారు.

రైతులు ప్రత్యామ్నాయ పంటలపై ఆసక్తి చూపాలి

సిరికొండ,ప్రభాతవార్త 03

మండలంలోని గడ్కోల్ గ్రామంలో మంగళవారం రోజు రైతులకు ఆయిల్ ఫామ్ సాగు పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాదు జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి నర్సింగ్ దాస్ మాట్లాడుతూ.... ఆయిల్ ఫామ్ పంటను సాగు చేస్తే ఒక ఎకరానికి లక్ష రూపాయల వరకు ఆదాయం పొందవచ్చని పేర్కొన్నారు.ఒక ఎకరానికి 50 మొక్కలు అవసరం అవుతాయని,ఒక్క మొక్క పూర్తి ధర 193 రూపాయలు కాగా అందులో 173 రూపాయలు సబ్సిడీ పోను మిగతా 20 రూపాయలు రైతు డిడి రూపంలో చెల్లించవలసి ఉంటుందని తెలిపారు. ఆయిల్ ఫామ్ సాగు చేయాలనుకున్న రైతులు తమ యొక్క పట్టాదారు పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు వ్యవసాయ విస్తీర్ణ అధికారులకు ఇవ్వాలని తెలిపారు.అనంతరం మండల వ్యవసాయ అధికారి వెంకటేష్ మాట్లాడుతూ.... ఈ యాసంగిలో రైతులు వరికి బదులుగా ఇతర ప్రత్యామ్నాయ పంటలు సాగుచేసుకోవలసిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో ఫ్రీ యూనిక్ ఆయిల్ పామ్ కంపెనీ జిల్లా మేనేజర్ గంగాధర్, ఏఈవో శివాని , గ్రామ సర్పంచ్ దేవగౌడ్ , గ్రామ ఎంపీటీసీ గంగారాం మరియు గ్రామ రైతుబంధు అధ్యక్షులు మహిపాల్ రెడ్డి మరియు రైతులు పాల్గొన్నారు.

దేవాలయంలో అన్నదానం

మాక్లూర్ ప్రభాతవార్త

మాక్లూర్ మండలం గంగరమంద గ్రామంలో హనుమాన్ దేవాలయంలో సప్త గత వారం రోజుల నుంచి పూర్వీకుల నుండి ఆనవాయితీగా వస్తున్న హనుమాన్ కి సింధూరం పూసి పువ్వులతో అలం కరించి వారం రోజులపాటు యజ్ఞం కలుస్తూ, భజన కార్యక్రమాలు చేసి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. ఈరోజు చివరి రోజు సందర్భంగా గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో గోపాల కల్వ శోభాయాత్ర నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, భజన భక్తులు,గ్రామ ప్రజలు, పెద్దలు,యువకులు,మహిళలు,పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే జయంతి

ఎడపల్లి, ప్రభాతవార్త

ఎడపల్లి మండల కేంద్రంలోనీ తనకాలన్ గ్రామంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా జరిపారు.ఆధునిక భారత దేశంలో తొలి మహిళా ఉపాధ్యాయుని తొలి సంఘ సంస్కరిణి సావిత్రిబాయి. 1000 మైళ్ల ప్రయాణం ఒక్క అడుగుతోనే ప్రారంభం అవుతుంది. ఆ తొలి అడుగు వేయడానికి భయపడకండి అంటూ భారతదేశంలో తరతరాలుగా సామాజికంగా, విద్యా విషయంగా, ఆర్థికంగా, రాజకీయంగా అణచివేతకు గురైన బీసీ, ఎస్సీ మహిళల్లో ధైర్యం నింపి వారి జీవితాల్లో విద్యార్థి పని వెలి గించి నాటి అసమాన మనువాద సాంప్రదాయానికి వ్యతిరేకంగా ఎదిరి ఇది నా దిశాలి సావిత్రిబాయి పూలే. 1896 97లో ప్లేగు ప్రబలి మహారాష్ట్ర జన జీవనాన్ని అతలాకుతలం చేసింది. ప్లేగు వ్యాధి సోకిన పిల్లల కోసం వైద్య శిబిరాలు నిర్వహించింది చివరకు ప్లేగు వ్యాధి సోకి 1897లో మార్చి 10న మరణించింది. ఈ రోజుల్లో మహిళలు చదువుకొని అన్ని రంగాల్లో ముందుకు తమ ప్రతిభను చాటుకుంటున్నారంటే దాన్ని వెనకాల సావిత్రి బాయి త్యాగం, కృషి ఎంతగానో ఉంది. అందుకే ఆమె మహి ళలకు చదువులు నేర్పిన చదువుల తల్లిగా చరిత్రలో నిలిచి పోయింది.